

# జీవిత సమస్యకు ఒక పరిష్కారం

ప్రియమైన మిత్రులారా,

పరతత్త్వంతో విలీనమవడమే యోగం యొక్క పరమ  ప్రయోజనం; ఈ లక్ష్యంతో పరిపూర్ణంగా విలీనమవడమే మన  ముందున్న సవాలు.

డా. ఇచాక్ అడీజే మేనేజ్మెంట్ నిపుణుల్లో అగ్రశ్రేణిలో ఉన్న మన  సోదరులు,  మనం  లక్ష్యంతో ఏ విధంగా పూర్తిగా విలీనీకరణ సాధించవచ్చో చాలా సరళమైన రీతిలో ఒక  నిష్పత్తి  ద్వారా ప్రతిపాదించడం జరిగింది. ఈ  నిష్పత్తి  వివిధరకాల సంస్థలకు వర్తించినప్పటికీ, ఆధ్యాత్మిక పథంలో లక్ష్యాన్ని విజయవంతంగా సిద్ధింపజేసుకోవాలనుకునే  అభ్యాసులందరికీ కూడా సమానంగా వర్తిస్తుంది.

నిష్పత్తి ఈ  క్రింది విధంగా ఉంది:

$$f\left\{\frac{\text{బాహ్య “ఏకీకరణ”}}{\text{అంతర్గత “విచ్ఛిన్నం”}}\right\}$$

నిష్పత్తిలో క్రిందనున్న (హారం) వ్యవస్థ యొక్క అంతర్గత విచ్ఛిన్నాన్ని సూచిస్తుంది. అందులోని సంఘర్షణను, పొందికలేనితనాన్ని సూచిస్తున్నది. నిష్పత్తిలో పైనున్న (లవం), వ్యవస్థ తన నిజమైన లక్ష్యంతో లేక ప్రయోజనంతో విజయవంతంగా ఎంతవరకూ మమేకమై ఉందో సూచిస్తుంది. అంతర్గత విచ్ఛిన్నం, అంతరంగ ఘర్షణ ఎంత తక్కువగా ఉంటే విజయం అంత ఎక్కువగా సిద్ధిస్తుంది.

ఒక సాధారణ ఉదాహరణ: ఒక వాహనం యొక్క ఇంజను,100 బ్రేక్ హార్స్ పవర్ శక్తిని వాహన చక్రాలకు అందిస్తుంది; కాని ఆ శక్తి ఏ మేరకు ఆ చక్రాలకు అందుతుంది నిజానికి? కచ్చితంగా మొత్తం అంతా అందదు. కొంత రాపిడి వల్ల తగ్గిపోతుంది, కొంత ఆ శక్తిని సరఫరా చేసే క్రమంలో తగ్గిపోతుంది. ఇలా వివిధ రకాలుగా శక్తి పోగా మిగిలిన శక్తి చక్రాలకు అందుతుంది. వాహనాన్ని సక్రమంగా సంరక్షించుకున్నట్లయితే తక్కువ శక్తిని మాత్రమే కోల్పోయి ఎక్కువ శక్తి చక్రాలకు సరఫరా అవుతుంది. ఆ విధంగా వాహనం తన ప్రయోజనాన్ని మెరుగైన విధంగా సాధించుకుంటుంది.


ఒక వ్యవస్థలో ఉండే పరిమితమైన శక్తి ఊహించగలిగే విధంగానే ప్రవహిస్తూ ఉంటుంది. ఈ శక్తి ప్రవాహాన్ని కబళించేది ఆ వ్యవస్థలో ఉన్న విచ్ఛిన్న తత్త్వాలు, అంతరంగ ఘర్షణలు, అసమర్థతలు. అంతరంగ సమస్యలకు ఎంత ఎక్కువగా ఈ శక్తిని వెచ్చించవలసి వస్తే, వ్యవస్థ యొక్క ప్రయోజనం కోసం, లక్ష్యం కోసం అంత తక్కువ శక్తి అందుబాటులో ఉంటుంది.

మన ఆధ్యాత్మిక సాధకులకు కూడా ఇది వర్తిస్తుంది. మన అంతరంగ జటిల తత్త్వాలతో లేక విచ్ఛిన్న తత్త్వాలతో ఎంతగా లీనమై ఉంటామో, మన అసలు లక్ష్యంతో అంత తక్కువగా విలీనమవడం జరుగుతుంది. ఈ సమస్యకు సహజమార్గం ఒక పరిష్కారాన్ని అందిస్తోంది. సహజమార్గ సాంప్రదాయంలో మనం చేపట్టే ఆధ్యాత్మిక యాత్రలో, మన అంతరంగ యాత్రలో పదమూడు చక్రాలగుండా ప్రయాణిస్తాం; ఈ పదమూడు చక్రాలు, అస్తిత్వంలోని మూడు ప్రధాన ఉన్నత అరోహణా క్షేత్రాలతో కూడి ఉన్నాయి – హృదయ క్షేత్రం, మనోక్షేత్రం, కేంద్రీయ క్షేత్రం. ఈ మూడు క్షేత్రాలను దాటుతూ వికాసం చెందిన కొద్దీ, కొంచెం-కొంచెంగా లక్ష్యంతో ఈ విలీనమవడాన్ని మనం గమనిస్తాం; అలా గాక ఆధ్యాత్మిక వికాసానికి విరుద్ధంగా ప్రయాణించినట్లయితే విచ్ఛిన్నమే పరిణామంగా ఏర్పడుతుంది.

సహజమార్గ సాంప్రదాయంలో మనం చేపట్టే ఆధ్యాత్మిక యాత్రలో, మన అంతరంగ యాత్రలో పదమూడు చక్రాలగుండా ప్రయాణిస్తాం; ఈ పదమూడు చక్రాలు, అస్తిత్వంలోని మూడు ప్రధాన ఉన్నత అరోహణా క్షేత్రాలతో కూడి ఉన్నాయి – హృదయ క్షేత్రం, మనోక్షేత్రం, కేంద్రీయ క్షేత్రం. ఈ మూడు క్షేత్రాలను దాటుతూ వికాసం చెందిన కొద్దీ, కొంచెం-కొంచెంగా లక్ష్యంతో ఈ విలీనమవడాన్ని మనం గమనిస్తాం; అలా గాక ఆధ్యాత్మిక వికాసానికి విరుద్ధంగా ప్రయాణించినట్లయితే కొంచెం-కొంచెంగా విచ్ఛిన్నమే పరిణామంగా ఏర్పడుతుంది.

## హృదయ  క్షేత్రంలోని 5 సలు, 5 అలు

హృదయ  క్షేత్రంలో ఛాతీ  భాగంలోనూ, కంఠంలోనూ కలిపి అయిదు చక్రాలున్నాయి. ప్రతీ చక్రానికి ప్రకృతిలోని  పంచభూతాల్లోని ఒక్కొక్క అంశంతో చాలా సన్నిహిత సంబంధం కలిగి ఉంది.






చక్రం 1
పృథ్వి



చక్రం 2
ఆకాశం



చక్రం 3
అగ్ని




చక్రం 4
జలం



చక్రం 5
వాయు

అలాగే ప్రతీ చక్రానికి ఈ పంచభూతాల్లో నుండి కలిగే పరస్పర విరుద్ధ లక్షణాలున్నాయి, ద్వంద్వాలున్నాయి.



ఇక్కడున్న సకారాత్మకమైన లక్షణాలన్నీ 'స' అనే అక్షరంతో ప్రారంభమవడం మీరు గమనించవచ్చు. అలాగే నకారాత్మకమైన ఆలోచనలన్నీ 'అ' అనే అక్షరంతో ప్రారంభమవడం గమనించవచ్చు. వీటిని మనం అయిదు 'స' లు గానూ, అయిదు అ'అ' లు గానూ సంబోధించుకోవచ్చు. ఈ అయిదు 'స'లు, అయిదు 'అ'లు కూడా ఆ చివరి నుండి ఈ చివరికీ, అటు–ఇటూ సాధారణంగా ఊగుతూ ఉంటాయి. ఆ విధంగా మనం ఎప్పుడూ అస్థిరంగా, విచ్ఛిన్నకర స్థితిలో ఉంటూ ఉంటాం.

మన అంతరంగ స్థితి సాధారణంగా ఈ సల, అల మిశ్రమంగా ఉంటుంది. ఒక స్థాయిలో సంతుష్టి ఉంటుంది, మరో స్థాయిలో భంగపాటునూ కూడా అనుభవిస్తూ ఉంటాం. వాస్తవానికి మన అంతరంగ స్థితి ఒక రకమైన జటిలత్వంతో నిండి ఉంటుంది.

చక్రాలు పని చేసే విధంగా చేసేవి ఏది? దేని జోక్యమూ లేకుండా ఉంటే చక్రాలు సహజంగానే విలీన స్థితికి అనుకూలంగానే పని చేస్తాయి; అవిచ్ఛిన్న స్థితికే అనేక కారణాలుంటాయి. సంస్కారాలుండటమే దీనికి ప్రధాన కారణం.

మన చేతన లోలోతుల్లో గతానికి సంబంధించిన సంఘటనలకు చెందిన ముద్రలు పని చేస్తూంటాయి. ఈ ముద్రల్లో అస్తిత్వానికి సంబంధించిన స్మృతులే గాక వాటికి సంబంధించిన ఉద్వేగాలు కూడా కూడి ఉంటాయి. వర్తమానంలో యేదైనా జరిగే సంఘటన గతంలో జరిగిన సంఘటనతో పోలి ఉంటే, ఆ సంస్కారం మొట్టమొదటిసారిగా ఏర్పడినప్పుడు దాని తాలూకు ఉద్వేగం ఏదైతే ఉందో ఆ సంస్కారం అనుభవంలోకి తీసుకు వస్తుంది. మనకు ఆ గతించిన సంఘటన గుర్తున్నా లేకపోయినా అంతర్లీనంగా జరిగిపోయే ప్రక్రియ ఇది. ప్రస్తుతంలో జరిగే సంఘటనలపై మనం గతంలోని ఈ ఉద్వేగాలను రుద్దడం చేస్తూ ఉంటాం; గతానికి సంబంధించిన ఈ ఉద్వేగాలు మన ప్రస్తుత ఆలోచనా విధ్నాన్ని ప్రభావితం చేసి ఒకవైపే ఆలోచించేలా చేస్తాయి; ప్రస్తుతం జరిగే సంఘటనల్కు తప్పుడు వ్యాఖ్యానాలిస్తాయి. ముఖ్యంగా ఈ సంస్కారాలు గతంలో మన ఇష్టాయిష్టాలను బట్టి ప్రస్తుతంలోని విషయాలను ఇష్టపడెలా గాని అయిష్టపడేలా గాని ప్రేరేపిస్తూ ఉంటాయి.

ఇంకా ముందుకు సాగితే, సంస్కారాలు – తామసికం, రాజసికం, సాత్వికం అని మూడు రకాలుగా ఉంటాయి. ప్రకృతి త్రిగుణాత్మకం, మూడు గుణాలతో కూడి ఉంటుంది– తమ్, రజ్, సత్ గుణాలతో కూడి ఉంది. గుణాలంటే ఏమిటి? అచేతన ప్రకృతి ఒకరకమైన ఫ్రీక్వెన్సీల్లో కంపిస్తూ ఉంటుంది; అందులో చైతన్యం

ముఖ్యంగా ఈ సంస్కారాలు గతంలో మన ఇష్టాయిష్టాలను బట్టి ప్రస్తుతంలోని విషయాలను ఇష్టపడేలా గాని అయిష్టపడేలా గాని ప్రేరేపిస్తూ ఉంటాయి.

ఉంటుంది, అదే వ్యక్తమవడానికి కారణం అవుతున్నది. తమ్, రజ్, సత్ అనేవి ప్రకృతిలోని మూడు మౌలిక ఫ్రీక్వెన్సీలు. ఈ మూడు కంపనలు చైతన్యాన్ని వ్యక్తమవడంలో ప్రభావితం చేస్తూ ఉంటాయి. అందుకే చేతనం తామసికంగానూ, రాజసికంగానూ, సాత్త్వికంగాను ఉంటుందిఉంటుంది. పూజ్య లాలాజీ మహారాజ్చైతన్యంపై ఈ గుణాల ప్రభావం ఎలా ఉంతుందో వివరిస్తారు:

> "తమ్ అంటే అజ్ఞానం, అలసత్వము, ఖాళీగా ఉండటం, జడత్వము, అయోమయస్థితి, ఇత్యాదివి. ఇవన్నీ మూల ఆధారభూతమైన వాటిని సూచిస్తాయి. రజ్ అనేది మధ్య స్థితి. దీని స్వభావం– సంఘర్షణ, చంచలత్వం, ఆలోచన, ఇత్యాదివి. ఇదెప్పుడూ మధ్యమ స్థాయిని సూచిస్తుంది. సత్ అంటే ఆనందం, స్వీకరించగలగడం, ఎత్తు, సూక్ష్మత్వం, పవిత్రత, గొప్పతనం. ఇది శిఖర స్థితి. అన్నిటికంటే ఎత్తైనది. ఇదే దీని సహజార్థం అందరూ ఆమోదించే అర్థం."

ఈ గుణాల పట్ల మంకున్న ఆకర్ష–వికర్షణలకు తగ్గట్టుగానే మనం సంస్కారాలను తామసిక, రాజసిక, సాత్త్విక ప్రవృత్తులుగా దారి తీసేలా ఏర్పరచుకోవడం జరుగుతూ ఉంటుంది.

సంస్కారం చురుకుగా పని చేసినప్పుడు అది ఒక రకమైన సకారాత్మకమైన రంగం గాని నకారాత్మకమైన రంగం గాని సృష్టిస్తుంది, దీనికి రంగాన్ని ఏర్పరచేసి ఈ చక్రాలు. ఉదాహరణకు ఒక సాంస్కారికపరమైన కోరిక నెరవేరిందనుకోండి, మొదటి చక్రం సంతుష్టితో కంపిస్తుంది. అదే ఆ కోరిక నెరవేరకపోయినట్లయితే అదే చక్రం అసంతుష్టితో కంపిస్తుంది. అలాగే ఇష్టం లేని విషయంతో సంపర్కం ఏర్పడినప్పుడు కూడా ఒక స్థాయి అసంతుష్టి ఏర్పడుతుంది.

ఒకవేళ సాంస్కారికపరమైన కోరిక యేదైనా కొంతకాలం నెరవేరకుండా ఉండిపోతే, అసంతుష్టి పెరిగిపోతుంది. ఫలితంగా రెండవ చక్రం కూడా ప్రభావితమయ్యి ప్రశాంతతను కోల్పోయి అశాంతి చోటు చేసుకుంటుంది. ఈ అశాంతి ఇంకా ఇలాగే కొనసాగిందంటే అది మూడవ చక్రంలోని అసంతృప్తిగా మారి ఆ తరువాత నాల్గవ చక్రాన్ని ప్రభావితం చేసి అధైర్యానికి దారి తీస్తుంది. ఆ తరువాతి పర్యవసానం ఆలోచనా విధానం భ్రమలకు, భ్రాంతులకు దారి తీసి అయిదవ చక్రాన్ని కూడా భంగపరచి సరైన అవగాహన లేకుండా ఉండే స్థితికి దారి తీస్తుంది.

గుణాలంటే ఏమిటి? అచేతన ప్రకృతి ఒకరకమైన ఫ్రీక్వెన్సీల్లో కంపిస్తూ ఉంటుంది; అందులో చైతన్యం ఉంటుంది, అదే వ్యక్తమవడానికి కారణం అవుతున్నది. తమ్, రజ్, సత్ అనేవి ప్రకృతిలోని మూడు మౌలిక ఫ్రీక్వెన్సీలు. ఈ మూడు కంపనలు చైతన్యాన్ని వ్యక్తమవడంలో ప్రభావితం చేస్తూ ఉంటాయి. అందుకే చేతనం తామసికంగానూ, రాజసికంగానూ, సాత్త్వికంగాను ఉంటుంది

సంస్కారాలు నెరవేరడం అనేది కొన్ని ప్రత్యేక పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. ఇది తాత్కాలికం, అసత్యము కూడా. నిజంగా నెరవేరడమూ అంటే, సాధకుడు నెరవేరడము, నెరవేరకపోవడము అనే విషయాలను సహజంగానే మరచిపోయి ఒక తేలికైన స్థితిలో స్థిరపడిపోవడం జరుగుతుంది; ఆ స్థితిలో స-అ ల మధ్య ఊగిసలాట తగ్గిపోయి ఒకరకమైన సమస్థితి ఏర్పడుతుంది.

సకారాత్మకమైన సలు, నకారాత్మకమైన అలు మనం అనుకున్న ప్రత్యేక లక్ష్యాలను చేరుకోవడంలో ఉండే సమాచారాన్ని అందజేస్తాయి. ఆ లక్ష్యం గనుక సాంస్కారికపరమైన కోరిక గాని వికర్షణ గాని అయి ఉంటే, వాటిని బట్టే ఆయా చక్రాల్లోని సలు గాని అలు గాని అనుభవంలోకి వస్తాయి. నిజానికి సంస్కారాలనేవి కంప్యూటర్ వైరస్ ల్లాంటివి: చక్ర వ్యవస్థను కలుషితం చేసి చక్రాలు సవ్యంగా ఉండనీయకుండా వాటిపై నియంత్రణను సాధిస్తాయి. సంస్కారాలు ఎప్పుడైతే నియంత్రణలో ఉన్నప్పుడు మన సంస్కారాలు స-స్థితుల అనుభవాల నెరవేరడం గమనిస్తాం. లేకపోయినట్లయితే మనం అ-స్థితుల్లోనే దుఃఖాల్లో ఉండిపోవడం జరుగుతుంది.

సంస్కారాలు నెరవేరడం అనేది కొన్ని ప్రత్యేక పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. ఇది తాత్కాలికం, అసత్యము కూడా. నిజంగా నెరవేరడమూ అంటే, సాధకుడు నెరవేరడము, నెరవేరకపోవడము అనే విషయాలను సహజంగానే మరచిపోయి ఒక తేలికైన స్థితిలో స్థిరపడిపోవడం జరుగుతుంది; ఆ స్థితిలో స-అ ల మధ్య ఊగిసలాట తగ్గిపోయి ఒకరకమైన సమస్థితి ఏర్పడుతుంది. లోలకం అటు-ఇటూ ఊగకుండా మధ్యలోకి వచ్చి స్థిరంగా ఒక చోట ఆగిపోతుందో అలాగ ఒక సమస్థితిలో ఉండిపోతుంది.

ఇటువంటి సమస్థితినే మన ప్రియమైన బాబూజీ మహారాజ్ "ఇదీ అదీ అన్నీ పోయాయి" అనే పదబంధం ప్రయోగించి వర్ణించడం జరిగింది. అంటే ద్వంద్వాలకతీతంగా సాధకుడు ముందుకు సాగిపోయాడని అర్థం. ఇదీ,అదీ అన్నీ పోయినప్పుడు ద్వంద్వాల మధ్య ఊగడం బాగా తగ్గిపోతుంది; ఎంతగా తగ్గిపోతుందంటే ఈద్వంద్వాలు ఇంచుమించ్గా ఏకమైపోతాయి. ఈ స్థితినే అవ్యక్త గతి అని అంటారు. వ్యక్తం చెయ్యలేని స్థితి అన్నమాట. ఇలా ద్వంద్వాలు వ్యక్తం కానంత మాత్రాన వాటి ప్రళయం జరిగిపోయిందని కాదు అర్థం. ద్వంద్వాలు ఇంకా ఉంటాయి గాని అవి వ్యక్తం అవ్వవు. అంతేగాక ఆ ద్వంద్వాల్లో వ్యక్తమయ్యే సామర్థ్యం ఇంకా ఉందని కూడా దీని అర్థం. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో అవసరాన్ని బట్టి వ్యక్తమవుతూ ఉంటాయి. అవి వ్యక్తమవడానికి గల ఒక కారణం ఏమిటంటే, మనకు మార్గదర్శనం చేయడం కొసం వ్యక్తమవుతాయి, సలు అనుభవంలోకి వచ్చినప్పుడు ప్రోత్సహించడానికి, అలు అనుభవంలోకి వచ్చేది మనలను హెచ్చరించడానికి వ్యక్తమవుతూ ఉంటాయి.

వివిధ చక్రాల్లో ఉండే ప్రకంపనల విధానంలో ప్రత్యేకమైన ఆనవాళ్ళుంటాయి. ఉదాహరణకు మన పిల్లలతో గాని, సహధర్మచారిణితో గాని, వ్యాపారంలో మనతోపాటు పనిచేసేవాళ్ళతో గాని కూడి ఉన్నప్పుడు, ముఖ్యంగా

ఇదీ,అదీ  అన్నీ పోయినప్పుడు ద్వంద్వాల మధ్య ఊగడం బాగా తగ్గిపోతుంది; ఎంతగా తగ్గిపోతుందంటే ఈద్వంద్వాలు ఇంచుమించుగా ఏకమైపోతాయి.  ఈ  స్థితినే  అవ్యక్త గతి   అని అంటారు. వ్యక్తం చెయ్యలేని

మన  సంతానంతో ఉన్నప్పుడు కలిగే సుఖం, అసాధారణమైన శాంతి చాలా ప్రత్యేకంగా ఉంటాయి. మీ కొడుకు మీ  ఒళ్ళో కూర్చున్నాడనుకోండి, అప్పుడు మీ  హృదయం  లోపల  స్పందించే పద్ధతిని గమనించడానికి ప్రయత్నించండి. పిల్లవాడు ఒక  బొమ్మ కోసం అల్లరి చేస్తున్నా, లేక  టీనేజీలో ఉన్న అదే  పిల్లవాడు తిరుగుబాటు ధోరణిలో ఉన్నప్పుడు మీ  ప్రక్కన వచ్చి కూర్చున్నప్పుడు గాని మీ  హృదయంలో కలిగే స్పందన విధానాన్ని గమనించి చూడండి. ఇరువురి సంబంధంలో ఎన్ని ఇబ్బందులున్నప్పటికీ కూడా, ఆ  వ్యక్తి  ప్రక్కనే కూర్చున్నప్పుడు రెండవ చక్రమైన ఆత్మ చక్రంలో ఒక  ప్రత్యేకమైన స్పందన కలుగుతుంది. మొదటి కారణం, మనకు ప్రియమైన ఆత్మ మనలను తల్లిదండ్రులుగా ఎంపిక చేసుకున్న ఆత్మ అవడం వల్ల. గర్భధారణ జరుగక పూర్వమే ఎంతో కాలం ముందే మన  మధ్య ఒక  విధమైన అనునాదం, ప్రతిస్పందన కలిగి ఉండటం వల్ల.

ఒక్కోసారి ఈ  బంధం ఇబ్బందికరంగా తయారవుతుంది. ఒక్కోసారి ఎంత  ఇబ్బంది పెడుతుందంటే ఈ బాంధవ్యం, ఏమి  చెయ్యాలో అర్థంగాక వీడు నాకే ఎందుకు పుట్టాడు?అంటూ అరుస్తాం కూడా. కాని మళ్ళీ అదే  బంధం మనకు ఆనందాన్ని, పరమశాంతిని కూడా అందిస్తుంది.  రెండు సన్నీవేశాల్లోనూ కూడా రెండవ చక్రంలో కలిగే ప్రకంపనలు ఎన్నెన్నో విషయాలను పుటలు–పుటలుగా  తెలియజేస్తాయి. రెండవ చక్రంలో స్పందన కలిగి  ప్రశాంతత పొందితే ఒక  స్థాయిలో  ఆ  ఆత్మతో అనునాదం కలిగి ఉన్నామని అనుకోవచ్చు. ఆ సమయంలో ఈ చక్రంలో ఒక  విధమైన తేలికదనం, ఒక  విధమైన మృదుత్వం అనుభూతి చెందవచ్చు. ఈ ప్రశాంతతను అనుభూతి చెందుతూనే మూడవ చక్రంలోని ప్రకంపనలు గనుక భారంగా లేకుండగా, కరిగిపోతున్నట్లుగా ఉండే భావం కలిగినట్లయితే, ఆ ఆత్మతో సంబంధం చాలా ఆత్మీయంగా ఉండబోతున్నదనుకోవచ్చును. మరింత ధృవీకరించుకోవాలంటే, మన  హృదయం ఆ సమయంలో స్వేచ్ఛగా, బరువు లేకుండగా, విస్తరిస్తున్నట్లుగా, తేలికగా,  ఆనందంగా ఉందంటే , ఇవన్నీ సాధారణంగా మన  ఆధ్యాత్మిక వికాసానికి  యేదో మంచి జరుగబోతున్నప్పుడే జరుగుతాయి కాబట్టి మనకేదో మంచి జరుగబోతోందనుకోవచ్చు. అందుకే మన  మాస్టర్ల  వంటి వ్యక్తిత్వాల ప్రక్కన కూర్చున్నప్పుడు అటువంటి అపూర్వమైన ఆనందం కలుగుతుంది మనకు. అటువంటి సూచనలు కలిగినప్పుడు మనం  ఏ భయం  లేకుండా ఆ సంబంధం చాలా వికాసదిశలో ఉంటు ఫలవంతంగా ఉంటుందన్న నిర్ధారణకు రావచ్చును. అలాగాకుండగా  మూడవ  చక్రంలో బరువుగా గాని ఒకటవ చక్రంలో కూడా కొంత భారం అనుభూతి చెందామంటే ఈ సంబంధం మనకు అనుకూలమైనది కాదని కచ్చితమైన  నిర్ధారణకు  రావచ్చును.

జీవితంలో నిర్ణయాలు తీసుకునేటప్పుడు, ఒక్కోసారి రెండు మహాపర్వతాల మధ్య నలిగిపోతున్నట్లు అనిపించవచ్చు. ఆ విధంగా మిమ్మల్ని పిండి చేసేస్తున్న అనుభవం కలిగినప్పుడు మీరు దేన్ని గురించి ఆలోచిస్తున్నారో దాన్ని

విడిచిపెట్టేయండి. అలాగే ఏ వ్యక్తి సమ్ముఖంలోనైనా రెండవ చక్రంలో ప్రశాంతతను కోల్పోయి, బరువుగా అనిపించిందంటే ఆ వ్యక్తితో సంబంధం పెట్టుకోకండి సాధ్యమైనంత వరకూ.

సల మీద, అల మీద రెంటి మీద తగిన శ్రద్ధ నిలపాలి. ఉదాహరణకు నాల్గవ చక్రం నుండి అధైర్యం ఒక సూచనగా కనిపించిందనుకోండి, మీరు చెయ్యాలనుకుంటున్న పనిని మానేయడానికి ఇది ఒక ముఖ్యమైన సూచనగా తీసుకోండి. మీరెప్పుడూ ధైర్యంగానే ఉంటారనుకోండి. అసలు ధైర్యం ఎందుకు? అని మీరు అడుగుతారు. ఉదాహరణకు అనైతికమైన పని చెయ్యడానికి ధైర్యం వల్ల ప్రయోజనం ఏమిటి? ఒక్కోసారి అయిదవ చక్రం స్పష్టతనివ్వదు. "ఈ స్పష్టతను నేను దేని కోసం వినియోగించుకోవాలి?" అని మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి. మీ మనసులో ఉండే ఉద్దేశాలేమిటి? ఆ స్పష్టతతో మీరేదైనా తప్పు చేయాలనుకుంటే, మీకు స్పష్టత లేకపోవడమే మంచిదయ్యిందని ఆ భగవంతుడికి కృతజ్ఞతలు చెప్పుకోండి.

## మనోక్షేత్రంలో "ఆయన, నేను" అనే ఆట

హృదయ క్షేత్రంలో అయిదు చక్రాల్లో అయిదు ద్వంద్వాలుంటే, మనోక్షేత్రంలో ఒక్క ద్వంద్వమే ఉంది: ఆయన–నేను అనే ద్వంద్వం. నేను ఎంత ఎక్కువగా ఉంటే ఆయన అంత తక్కువగా ఉంటాడు; అలాగే నేనెంత తక్కువగా ఉంటే ఆయన ప్రభావం అంత ప్రబలంగా ఉంటుంది. మనోక్షేత్రంలో నేర్చుకోవలసిన పాఠం ఏమిటంటే, మనలను మనం చెఱిపేసుకొని కేవలం ఆయనను మాత్రమే మన జీవితాన్ని ఏలేలా చూసుకోవడం.

బాబూజీ మహారాజ్ తన సహచరుల్లో ఒకరికి ఉత్తరం వ్రాస్తూ,"ఆయన స్మరణ ఒక్క క్షణం కోల్పోయినా చింతించవలసిందే" అని వ్రాసారు. యూదులు దీన్ని పాపం లేక హటా అంటారు; దీనర్థం ప్రక్కదారి పట్టడం లేక మూలం నుండి దూరమవడము, అని అర్థం. మీ సెల్ ఫోన్ ఏరోప్లేన్ మోడ్ లో పెట్టడమ్లాంటిది: సిగ్నల్ ఎప్పుడూ ఉంటుంది కాని అది అందకుండా మిమ్మల్ని మీరే బ్లాక్ చేసుకున్నారన్నమాట. అదే విధంగా, దైవం యొక్క సిగ్నల్ అనవచ్చు ఎప్పుడూ అందుబాటులో ఉంటుంది. మనం అందుకొనే స్థితిలో ఉండాలంతే. స్మరణ కోల్పోయామని చింతించడం అంటే అపరాధ భావంతో కుమిలిపోతూ విచారంగా ఉండటం కాదు, లేక నిరాశతో ఉండిపోవడం కాదు. పశ్చాత్తాపం అంటే ఆత్మవిశ్వాసంతో మూలాన్ని తిరిగి చేరుకోవాలని తీర్మానించుకోవడం. ఇక్కడ మనకు మార్గాన్ని ఏర్పరచేది మన ప్రేమే.

నేను ఎంత ఎక్కువగా ఉంటే ఆయన అంత తక్కువగా ఉంటాడు; అలాగే నేనెంత తక్కువగా ఉంటే ఆయన ప్రభావం అంత ప్రబలంగా ఉంటుంది. మనోక్షేత్రంలో నేర్చుకోవలసిన పాఠం ఏమిటంటే, మనలను మనం చెఱిపేసుకొని కేవలం ఆయనను మాత్రమే మన జీవితాన్ని ఏలేలా చూసుకోవడం

భౌతిక క్షేత్రంలో ప్రేమ ఇంద్రియాల ద్వారా కామంగా వ్యక్తమవుతుంది. ప్రకృతి యొక్క ఈ భౌతిక గుణంతో అంటే తమంతో ఏకమై మనం ఆ తామసిక స్థాయిలో నెరవేర్చుకోవడం జరుగుతుంది. శారీరక సుఖాలు ఎప్పటికీ హృదయాన్ని తృప్తిపరచలేవు. నిస్సందేహంగా, కామం నేరవేరిన తరువాత హృదయంలో కలిగే అసంతృప్తి ఇద్దరు వ్యక్తుల్లో మరింత అంతరాన్ని సృష్టిస్తుంది. దాని మూలానే పశ్చాత్తాపం మనలోకి ప్రవేశిస్తుంది.

మనోక్షేత్రంలో ప్రేమ ఉద్వేగపరమైన ప్రేమగా వ్యక్తమవుతుంది. ఈ రాజసికమైన, ఎక్కువగా పరివర్తన చెందగల ఆస్కారం ఉన్నటువంటి మనసు, ఉద్వేగాల క్షేత్రంతో ఏకమైపోవడం వల్ల ఆ స్థాయిలో ప్రేమను నెరవేర్చుకోవడానికి ప్రయత్నిస్తూ ఉంటాం. కాని, రాజసికంగా నేరవేరడం అనేది అందులోనే అస్థిరత నెలకొని ఉండటం వల్ల ఎప్పుడూ అందీ-అందకుండా జారిపోతున్నట్లుగానే ఉంటుంది. రజోగుణంలోని అస్థిరత్వం వల్ల ప్రేమికుడు అనిశ్చితిలో ఉండిపోతాడు, అస్తమానూ ఆ సంబంధాన్ని పదే పదే పునఃసమీక్షించుకుంటూ ఉంటాడు, గతంలో జరిగిన సంఘటనలను తలచుకొని బాధపడుతూ, భవిష్యత్తులో జరగబోయే సంఘటనలను ఊహించుకుంటూ చింతిస్తూ ఉంటాడు. ప్రేమ అనే పరిధిలో నెరవేరడం అనేది ఎప్పుడూ భద్రత లేని వ్యవహారమే; ఎప్పుడూ ఒక స్థాయిలో ముందుకీ-వెనక్కీ లాగబడుతూనే ఉంటాడు మనిషి.

ఆధ్యాత్మిక క్షేత్రంలో ప్రేమ భక్తి దిశగా ఉన్నతంగా ఎదుగుతుంది, ఆ దివ్య
పరమాత్మతో అనుబంధం ఏర్పడటం జరుగుతుంది; ఆ స్థితిలో ప్రతీ
మమకారానికి అతీతంగా, దైవీ గుణాలతో సహా అన్నిటికీ అతీతంగా ఎదగడం
జరుగుతుంది; అదే సత్త్వ గుణం. శ్రీకృష్ణ భగవానుడు భక్తి త్రిగుణాతీతమైనదని
చెప్పడం జరిగింది. ఈ గుణాల మత్తులో ఉన్నంత వరకూ భగవంతుని నిజమైన
అర్థంలో సమీపించడం జరగదు

ఆధ్యాత్మిక క్షేత్రంలో ప్రేమ భక్తి దిశగా ఉన్నతంగా ఎదుగుతుంది, ఆ దివ్య పరమాత్మతో అనుబంధం ఏర్పడటం జరుగుతుంది; ఆ స్థితిలో ప్రతీ మమకారానికి అతీతంగా, దైవీ గుణాలతో సహా అన్నిటికీ అతీతంగా ఎదగడం జరుగుతుంది; అదే సత్త్వ గుణం. శ్రేఏకృష్ణ భగవానుడు భక్తి త్రిగుణాతీతమైనదని చెప్పడం జరిగింది. ఈ గుణాల మత్తులో ఉన్నంత వరకూ భగవంతుని నిజమైన అర్థంలో సమీపించలేము.

నిరాకార, నిర్గుణ బ్రహ్మను రూపాలను, గుణాలను త్యజిస్తే తప్ప సమీపించలేము. ఉదాహరణకు సాత్త్విక లక్షణాలైనటువంటి శాంతి కోసం గాని బ్రహ్మవిద్య అయినాసరే కోరుకున్నామంటే పరతత్త్వంతో మన సంబంధం కళంకమైనట్లే. ఆ ఒక్క కోరిక ఉండటం వల్ల దైవంతో సంబంధం వ్యాపార సంబంధమైపోతుంది.అష్టావక్రుని సలహా గనుక మనం పాటించినట్లయితే విషయాలను విషంగా భావించినట్లయితే, ఒక్క విషంబొట్టైనా సరే ఆ పవిత్ర సంబంధాన్ని కలుషితం చేసేస్తుందని, భక్తి పరిపక్వం గాకుండగా సంకటంలో పడేస్తుందని మనకు అర్థమవుతుంది.

భక్తి గురువు యొక్క మానసిక గర్భాన్ని ప్రభావితం చేస్తుంది. ఆ భక్తి గనుక స్థిరంగా, నిలకడగా ప్రేమపూరితంగా, పూజ్యభావంతో, కృతజ్ఞతతో ఉన్నట్లయితే, ఒక నూతన ఆధ్యాత్మిక అస్తిత్వం– ది స్పిరిచ్యువల్ ఎంటిటీ – బ్రటర్ వరల్డ్ లో ఉద్భవిస్తుంది. అది మీ అస్తిత్వమే. మరొకరి భక్తిని ఏ విధంగా అనుకరించలేరో, అదే విధంగా మరొకరి అస్తిత్వాన్ని కూడా మీరు తీసుకోలేరు.

ప్రతి ఒక్కరూ అటువంటి దివ్య అస్తిత్వం సిద్ధింపజేసుకోగలరు, అటువంటి ఆధ్యాత్మిక పరిణతిని సాధించుకోవాలి కూడా – మీదైన దివ్య అస్తిత్వాన్ని సిద్ధింపజేసుకోవాలి. మాస్టరు తన మానసిక గర్భంలో అభ్యాసిని



భక్తి గురువు యొక్క మానసిక గర్భాన్ని ప్రభావితం చేస్తుంది. ఆ భక్తి గనుక స్థిరంగా, నిలకడగా ప్రేమపూరితంగా, పూజ్యభావంతో, కృతజ్ఞతతో ఉన్నట్లయితే, ఒక నూతన ఆధ్యాత్మిక అస్తిత్వం– ది స్పిరిచ్యువల్ ఎంటిటీ – బ్రటర్ వరల్డ్ లో ఉద్భవిస్తుంది. అది మీ అస్తిత్వమే

ఉంచుకోవాలంటే, అభ్యాసిలో ఉండవలసిన అర్హత అభ్యాసి ప్రేమ కోసం ప్రేమించగలగాలి, ఆరాధించడం కోసం ఆరాధించాలి, పూజ్యభావంతో ఉండటం కోసం పూజ్యభావం కలిగి ఉండాలి. వ్యక్తిగత కోరికలకు గాని, ఆకాంక్షలకు గాని, ఎటువంటి ఆశ  గాని, లేక  ఏ విధమైన నెరవేరని సంతృప్తి  ఉండకూడదు.

భక్తుడనేవాడు శరణాగతి జీవనాన్ని గడుపుతూ ఉంటాడు, నిశ్చింతతో కూడిన స్వేచ్ఛగా ఉండే ఆత్మసమర్పణా స్థితిలో, ఏ దాడికైనా అనువైన దుర్బలంతో సంతోషంగా ఉండటానికి ఇష్టపడతాడు. శరణాగతిలో ప్రేమ ఉంటుంది  కాని  ప్రేమ అనే  భావం  ఉండదు; కృతజ్ఞత ఉంటుంది కాని "నేను కృతజ్ఞుడిని అనే  భావం" కరిగిపోయి ఉంటుంది. శర్ణాగతి అనే  భావం కూడా ఉండదు; ఎందుకంటే  దుష్ట అహంకారం కూడా పూర్తిగా తగ్గిపోవడం  వల్ల. చెట్టు రావాలంటే బీజం అదృశ్యమైపోవాలి. ఆధ్యాత్మిక అస్తిత్వం అంటే స్పిరిచ్యువల్ ఎంటిటీ పుట్టాలంటే "నేను" అనేది అదృశ్యమైపోవాలి. అప్పుడు మనం  బాబూజీ మహారాజ్ చెబుతున్న సూక్ష్మమైన, ఎవరి పైనా ఎటువంటి భారమూ గాకుండగాఉండే స్థితిని సమీపించగలుగుతాం. కాని తన చుట్టూ అన్నీ వాటంతటఅవే జరిగిపోతూ ఉంటాయి, అటువంటి స్థితిని సమీపించగలుగుతాం.

మనలో అప్పుడప్పుడు మనం గమనించే విచ్ఛిన్నకర స్థితి ఈ అసంఖ్యాకమైన సంస్కారాల పరస్పర క్రియలవల్ల సంభవించేది; అదే  మన  దృష్టికోణాన్ని అస్పష్టం చేసేది,  ఇవి  గాక  త్రిగుణాలు మన  స్వభావానికి రంగులు పూస్తాయి, పిండ ప్రదేశ్ లోని ఈ అయిదు ద్వంద్వాలు కూడా పని  చేయడం వల్ల ఈ జటిలత్వం తయారవుతుంది. మనలో ఉన్న జటిలత్వానికి గల  సమాధానం ఇదే. "ఆయన, నేను" అనే  సరళమైన ద్వంద్వం, మన  నిమ్న ప్రకృతిని కరిగించడం ద్వారా ఆయన  ప్రకృతి ఉపరితలం మీదకు తీసుకువస్తుంది; చివరికి "ఆయన, నేను" అనే  ద్వంద్వం కూడా  "ఆయన" అనే  ఏకత్వంగా మారిపోతుంది.

పూజ్య లాలాజీ  మహారాజ్ వ్రాసినట్లుగా: "భగవంతుడు తనను తాను మీ  హృదయాల్లో దాగి, మిమ్మల్ని బయట పెట్టాడు; ఇప్పుడు మీరు  దాగుకొని  భగవంతుడిని బయట పెట్టండి!  అదే  నిజమైన సాధన."

ప్రేమతోనూ, గౌరవంతోనూ,
కమలేష్

95వ జయంతి సందర్భంగా

పూజ్య శ్రీ చారీజీ మహారాజ్

జూలై 23, 24 మరియు 25, 2022

heartfulness
advancing in love

